అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 68 | మంగళవారం 19 మే 2026 | పేజీలు : 4 | వెల : 3/-







# రుచిరా..!
# పేదోడి ఇంట్లో భోజనం ఎంతో రుచిరా..!!

### మార్కెట్లో సీఎం చేపలు కొని.. ఆ చేపలను వండించి
### మత్స్యకార కుటుంబంతో కలిసి భోజనం చేసిన సీఎం చంద్రబాబు భోజనం





**(అంకుశం, కావలి, మే 19):**
ఎంతో రుచిరా.. మీ ఇంట్లో భోజనమెంతో రుచిరా.. అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ఓ మత్స్యకార కుటుంబ సభ్యులతో కలిసి భోజనం ఆరగించారు. నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న స్థానిక చేపల మార్కెట్‌ను సందర్శించి మత్స్యకారులతో మాట్లాడిన సీఎం అక్కడే స్వయంగా చేపలు కొనుగోలు చేసి ఓ మత్స్యకారుడి ఇంటికి వెళ్లి వండించి అక్కడే భోజనం చేశారు. కుటుంబ సభ్యుడిలా వారితో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. మార్కెట్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రికి మత్స్యకారుడు తానంగారి బాబు, ఆయన కుమారుడు గిరి స్వాగతం పలికారు. సీఎం తమ మార్కెట్‌కు రావడం పట్ల మత్స్యకారులు, వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు. మత్స్యకారుడు తానంగారి బాబుతో మాట్లాడిన ముఖ్యమంత్రి... వారి జీవనోపాధి, చేపల వేట పరిస్థితులు, మార్కెట్‌లో చేపల విక్రయాలపై అడిగి తెలుసుకున్నారు. 'మత్స్యకారుల సేవలో' పథకం ద్వారా ఏడాదికి అందుతోన్న రూ.20 వేల ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతోందని బాబు సీఎంకు వివరించారు. స్థానికంగా లభించే చేపల రకాల గురించి సీఎం ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌లో సందర్శన అనంతరం స్థానిక మత్స్యకారుడు తానంగారి బాబు ఆహ్వానం మేరకు సీఎం వారి ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ లో కొనుగోలు చేసిన చేపలు తీసుకుని వెళ్లారు. తానంగారి బాబు సతీమణి వెంకమ్మ ముఖ్యమంత్రి తెచ్చిన చేపలను తమ ఇంట్లో వండారు. వెంకమ్మ చేపల పులుసు పెట్టే సమయంలో సీఎం చంద్రబాబు అక్కడే ఉండి కూర వండే విధానాన్ని పరిశీలించారు. స్వయంగా కొద్దిసేపు గరిటె తిప్పారు. ఇటీవల బిడ్డకు జన్మనిచ్చిన వెంకమ్మ కుమార్తెతో మాట్లాడి తల్లీబిడ్డ బాగోగుల గురించి ఆరా తీశారు. వెంకమ్మ చేపల కూర సిద్ధం చేయడంతో వారి ఇంట్లోనే కుటుంబ సభ్యులతో కలిసి కింద కూర్చుని భోజనం చేశారు. ఈ సందర్భంగా సీఎం స్వయంగా తన చేతులతో వారికి చేపల పులుసును వడ్డించారు. అనంతరం వారితో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రూప్ ఫోటో దిగారు.

## ఆచార్య రాచపాలెంకు అడిగోపుల సాహిత్య ప్రతిభా పురస్కారం



**అంకుశం న్యూస్అనంతపురము, మే 19 :**
ప్రసిద్ధ అభ్యుదయకవి అడిగోపుల వెంకటరత్నం పేరుమీద ఆయన కుటుంబ సభ్యులు నెలకొల్పిన "అడిగోపుల సాహిత్య ప్రతిభా పురస్కారం -2026" కు సుప్రసిద్ధ అభ్యుదయ సాహిత్య విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు అవార్డు వ్యవస్థాపకులు, అడిగోపుల కుటుంబ సభ్యులు వెల్లడించారు. జులై నెల రెండవ వారంలో తిరుపతిలో జరగనున్న ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని రాచపాలెంకు అందజేయనున్నట్లు ఆస్ట్రేలియా నుంచి "తెలుగుసందడి" సాహిత్య, సాంస్కృతిక వ్యవహారాల సంచాలకుడు అడిగోపుల శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ, తెలుగు; పీహెచ్.డి (1970-77) చేశారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, యోగివేమన విశ్వవిద్యాలయాలలో 38 ఏళ్ళు తెలుగు అధ్యాపకుడుగా పని చేశారు. 102 విమర్శ, పరిశోధన, కవిత్వ, సంపాదక పుస్తకాలు ప్రచురించారు. 45 మంది పరిశోధకులకు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ సభ్యుడుగా, నేషనల్ బుక్ ట్రస్ట్ తెలుగు సలహామండలి సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం సభ్యుడిగా పని చేశారు. కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారంతో పాటు 23 పురస్కారాలు అందుకున్నారు. అర్ధ శతాబ్దకాలం సాహిత్య సేవలో 30 గ్రంథాలతో అభ్యుదయ కవిత్వాన్ని సమృద్ధి చేసిన "అడిగోపుల వెంకటరత్నం స్మారక పురస్కారాన్ని", తెలుగు సాహిత్య విమర్శను అర్ధ శతాబ్దకాలం

- మిగతా 2లో

## రైతులను నిండా ముంచిన
# వర్షాలు



**హైదరాబాద్**
అకాల వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. కష్టపడి పండించిన పంట అంత తడిసిముద్దైంది. కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కళ్ల ముందే తడిసిపోతుంటే కర్షకులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తడిసిన ధాన్యాన్ని కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని వేడుకుంటున్నారు. ద్రోణి, ఉపరితల చక్రవాత ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రంలో ఉరుములు-మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఇప్పటికే ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు


- మిగతా 3లో

# తీరం మనదే..! వేటా మనదే..!! మత్స్య సంపదా మనదే...!!!

### చేపల వేటకు సబ్సీడీపై 200 మెకనైజ్డ్ బోట్లు
### మత్స్యకారుల సేవలో భాగంగా రూ.262 కోట్లను పంపిణీ చేసిన సీఎం
### ప్రజా ప్రభుత్వానిది సంక్షేమం.. గొడ్డలి పార్టీది ఫేక్ ప్రచారం
### నెల్లూరు జిల్లా కావలిలో మత్స్యకారుల సేవలో సీఎం చంద్రబాబు

**(అంకుశం, కావలి, మే 19):**
తీరం మనదే.. వేటా మనదే.. మత్స్య సంపదా మనదే అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం మత్స్య కారుల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. వేట నిషేధ సమయంలో 1,30,796 మంది మత్స్య కార కుటుంబాలకు రూ. 261.50 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించారు. మత్స్య కారుల సేవలో కార్యక్రమంతో మత్స్య కారుల కుటుంబానికి రూ.20 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి వారు చేసే ఫేక్ ప్రచారాలను పట్టించు కోవద్దని స్పష్టం చేశారు. సీఎం ప్రసంగిస్తున్న సమయంలోనే మత్స్య కారుల సేవలో లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ అయ్యాయి.

- మిగతా 2లో



# అభివృద్ధి జరగకపోవడానికి అసలు కారణం నక్సలిజమే

భద్రతా బలగాల ధైర్యసాహసాలు, త్యాగాల వల్లే నిర్దేశిత గడువు 2026 మార్చి 31 కంటే ముందే దేశం నుంచి నక్సలిజాన్ని అంతం చేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో జరిగిన 26వ సెంట్రల్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బస్తర్ నక్సల్స్ రహిత ప్రాంతంగా మారడం అందరికీ గర్వకారణమని అన్నారు. కేంద్రం చేపట్టిన నక్సల్స్ రహిత పోరాటానికి చాలా బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. కానీ, ఛత్తీస్‌గఢ్‌లో గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమకు కనీస సహకారం అందించలేదని ఆరోపించారు. 2023 డిసెంబరు 13న ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ సర్కార్ ఏర్పడిన వెంటనే బస్తర్‌లో మిగిలిన నక్సలైట్లను ఏరివేశామని అమిత్ షా తెలిపారు. బస్తర్ ప్రజలు ఇప్పుడు నిర్భయంగా జీవిస్తున్నారన్న ఆయన, ఈ ప్రాంత అభివృద్ధికి చేపట్టిన 'వీర్ గుండాధర్ సేవా డేరా' కార్యక్రమాన్ని కొనియాడారు.

"బస్తర్ ప్రజల్లో ఇప్పుడు భవిష్యత్తు పట్ల ఆత్మవిశ్వాసం, భరోసా వాతావరణం కనిపిస్తోంది. భయానక వాతావరణం, తుపాకుల నీడలో బతకాల్సిన పరిస్థితులు ఇప్పుడు ముగిసిపోయాయి. ఎట్టకేలకు బస్తర్ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటోంది. బస్తర్ నక్సల్ రహిత ప్రాంతంగా మారడం మనందరికీ ఎంతో సంతోషకరమైన విషయం. 2024 ఆగస్టు



24న జరిగిన ఒక సమావేశంలోనే 2026 మార్చి 31 నాటికి దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేస్తామని ప్రకటించాం. భద్రతా దళాల శౌర్యం, ధైర్యం, త్యాగాల ఫలితంగా మార్చి 31 గడువు తేదీకి ముందే నక్సలిజం పూర్తిగా నిర్మూలించాం. కాగా, 2023 డిసెంబర్ 13న విష్ణు దేవ్ సాయి నాయకత్వంలో ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. అంతకుముందు ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండేది. నక్సల్ రహిత ఉద్యమంలో బీజేపీయేతర ప్రభుత్వాలు చాలా వరకు మాకు మద్దతు ఇచ్చాయి, కానీ ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాకు మద్దతు ఇవ్వలేదు."

**'అభివృద్ధి జరగకపోవడానికి అసలు కారణం నక్సలిజమే'**

"నక్సల్ బరి నుంచి నక్సలిజం విస్తరించడం మొదలైనప్పటి నుంచి దానికి మద్దతిచ్చే మేధావులు ఒక వాదన వినిపిస్తూ వస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరగనందు వల్లే నక్సలిజం ఉద్భవించిందని చెబుతున్నారు. కానీ అది నిజం కాదు. వెనక్కి తిరిగి చూస్తే అభివృద్ధి జరగకపోవడానికి అసలు కారణం నక్సలిజమే అని స్పష్టంగా అర్థమవుతుంది. దేశంలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల కంటే కూడా వెనుకబడిన ప్రాంతాలు చాలా ఉన్నాయి. కానీ అక్కడ నక్సలిజం పుట్టలేదు. ఆ ప్రాంతాలు క్రమంగా అభివృద్ధి చెందుతూ ముందుకు వెళ్తున్నాయి. మన బస్తర్, ఇతర నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉండిపోయాయి." అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. "బస్తర్ ప్రాంతంతో సహా ఈ జిల్లా మొత్తాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేయాలనే లక్ష్యంతో కేంద్ర హోం శాఖ ఇక్కడ సుమారు 200 భద్రతా శిబిరాలను ఏర్పాటు చేసింది. ఈ శిబిరాల్లోని జవాన్లు, ఐ=+, ఛత్తీస్‌గఢ్ పోలీసు సిబ్బంది ఆయా ప్రాంతాల భద్రతను పర్యవేక్షించేవారు. అయితే ఇప్పుడు బస్తర్ నక్సల్ రహితంగా మారింది. ఈ నేపథ్యంలోనే మొదటి దశలో భాగంగా అందులోని 70 శిబిరాలను 'వీర్ షహీద్ గుండాధర్ సేవా డేరా'లుగా మార్చాలని మేము నిర్ణయించాము." అని అమిత్ షా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, సోమవారమే ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో అమిత్ షా 'షహీద్ వీర్ గుండాధర్ సేవా డేరా జన సువిధా కేంద్రాన్ని' ప్రారంభించారు. ఈ సేవా కేంద్రం ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన 371 పథకాల ప్రయోజనాలు ఒకే చోట ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి.

# భారత్‌కు అపాచీ హెలికాప్టర్లు, ఎం777ఏ2 హోవిట్జర్లు

భారత్ అమ్ములపొదిలో ఉన్న అపాచీ హెలికాప్టర్లు, హోవిట్జర్ ఫిరంగులకు నిర్వహణ, మద్దతుపరమైన సర్వీసులను అందించే ప్రతిపాదనలకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. భారత్‌కు రూ. 1,909 కోట్లు (198.2 మిలియన్ డాలర్లు) విలువైన అపాచీ హెలికాప్టర్ల పరికరాలు, సపోర్ట్ సర్వీసులను అందిస్తామని వెల్లడించింది. ఎం777ఏ2 అల్ట్రా లైట్ హోవిట్జర్ ఫిరంగుల నిర్వహణకు మద్దతును అందించే ప్రతిపాదనకూ అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించిన అంచనా వ్యయం దాదాపు రూ. 2,217 కోట్లు (230 మిలియన్ డాలర్లు). భారత్ వద్దనున్న అపాచీ హెలికాప్టర్ల సర్వీసింగ్‌కు బోయింగ్ కంపెనీ, లాక్‌హీడ్ మార్టిన్, హోవిట్జర్ ఫిరంగుల సర్వీసింగ్‌కు యూకేలోని క్యుంబ్రియాకు చెందిన బీఏఈ సిస్టమ్స్ కాంట్రాక్టర్లుగా వ్యవహరిస్తాయని అమెరికా విదేశాంగ శాఖ పేర్కొంది.

భారత్ మా ప్రధాన రక్షణ భాగస్వామి

**'అపాచీ హెలికాప్టర్ల ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సాంకేతిక డేటా, ప్రచురణలు, సిబ్బంది శిక్షణ,**

సహాయక సేవలను తమకు అందించాలని భారత్ కోరింది. ఇందుకోసం అమెరికా ప్రభుత్వం, కాంట్రాక్టర్ల సహాయాన్ని అభ్యర్థించింది. దీంతోపాటు ఎం777ఏ2 అల్ట్రా లైట్ హోవిట్జర్ ఫిరంగుల దీర్ఘకాలిక నిర్వహణలోనూ సహాయాన్ని అందించాలని భారత్ విన్నవించింది. ఆ ఫిరంగుల అనుబంధ వస్తువులు, విడి భాగాలు, మరమ్మతు, శిక్షణ, సాంకేతిక సహాయం, లాజిస్టిక్స్ విభాగాల్లో సహకరించాలని భారత్ కోరింది. ఈ ప్రతిపాదనలకు మేం ఆమోదం తెలిపాం. అమెరికా-భారత వ్యూహాత్మక సంబంధాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ సహకారాన్ని అందిస్తున్నాం. మేం భారత్‌ను ఇండో-పసిఫిక్, దక్షిణాసియా ప్రాంతాలలో రాజకీయ స్థిరత్వం, శాంతి, ఆర్థిక పురోగతికి దోహదపడే ప్రధాన రక్షణ భాగస్వామిగా భావిస్తున్నాం. దాని భద్రతను మెరుగుపర్చేందుకే ఈ సాయం చేస్తున్నాం. దీనివల్ల భవిష్యత్



ముప్పులను ఎదుర్కొనేలా భారత్ సామర్థ్యం ఇనుమడిస్తుంది. ప్రాంతీయ ముప్పులకు అడ్డుకట్ట పడుతుంది. భారత్‌కు ఈ సహాయక సేవలను అందిస్తున్న ఫలితంగా అమెరికా రక్షణ సంసిద్ధతపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడదు' అని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది.

**భారత్ వద్ద ఎన్ని అపాచీలు ఉన్నాయి?**

భారత రక్షణ దళాల వద్ద మొత్తం 28 అత్యాధునిక అపాచీ హెలికాప్టర్లు ఉన్నాయి. వీటిలో 22 హెలికాప్టర్లు వాయుసేన వద్ద, 6 హెలికాప్టర్లు ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్ వద్ద ఉన్నాయి. అమెరికాకు చెందిన బోయింగ్ సంస్థతో వేర్వేరు సమయాల్లో చేసుకున్న ఒప్పందాల ప్రకారం ఒక్కో హెలికాప్టర్ ధర మారుతూ వచ్చింది. తొలి 22 అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు 2015లో భారత్ - అమెరికా మధ్య ఒప్పందం కుదిరింది. అవన్నీ 2020 నాటికే డెలివరీ అయ్యాయి. వీటన్నింటిని వాయుసేనకే అందించారు. ఇక 2025 జులైలో 3 అపాచీ హెలికాప్టర్లు, 2025 డిసెంబరులో మరో 3 హెలికాప్టర్లను భారత్ కొనుగోలు చేసింది. వీటిని ఆర్మీకి అందజేసింది.

**అపాచీల ధర ఎంత ?**

22 అపాచీ హెలికాప్టర్ల కోసం 2015లో కుదిరిన ఒప్పందం ప్రకారం, భారత వాయుసేనకు ఒక్కో హెలికాప్టర్ సగటున రూ. 678 కోట్లు పడింది. 2025 సంవత్సరం నాటికి ఈ హెలికాప్టర్ల రేట్లు గణనీయంగా పెరిగాయి. ఆ ఏడాది భారత్‌కు అమెరికా డెలివరీ చేసిన 6 అపాచీ హెలికాప్టర్ల మొత్తం విలువ దాదాపు రూ. 4,168 కోట్లు (930 మిలియన్ డాలర్లు). అంటే ఒక్కో హెలికాప్టర్ ధర దాదాపు రూ. 860 కోట్ల నుంచి రూ. 948.5 కోట్లు ఉంటుంది. ఈ ఒప్పందంలో హెలికాప్టర్లే కాకుండా వాటి విడిభాగాలు, అత్యాధునిక లాంగ్‌బో రాడార్‌లు, హెల్‌ఫైర్ క్షిపణులు, ఆయుధ సామగ్రి, పైలట్ల శిక్షణ కూడా కలిసి ఉన్నాయి.

**చైనా బార్డర్‌లో హోవిట్జర్ ఫిరంగులు**

భారత సైన్యం వద్ద మొత్తం 145 ఎం777 అల్ట్రా లైట్ హోవిట్జర్ ఫిరంగులు ఉన్నాయి. వీటిలో 25 ఫిరంగులు నేరుగా అమెరికా/బ్రిటన్ నుంచి వచ్చాయి. మిగితా 120 ఫిరంగులను మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా భారతీయ సంస్థ మహీంద్రా డిఫెన్స్ మన దేశంలోనే అసెంబుల్ చేసింది. ఈ 145 ఫిరంగులతో భారత సైన్యం చైనా సరిహద్దుల్లో మొత్తం 7 ఆర్టిలరీ రెజిమెంట్లను ఏర్పాటు చేసింది. ఒక్కో హోవిట్జర్ ఫిరంగి ధర దాదాపు రూ. 35 కోట్లు. వీటిని బ్రిటన్‌కు చెందిన బీఏఈ సిస్టమ్స్ సంస్థ తయారు చేస్తుంది. టైటానియం లోహంతో తయారు కావడం వల్ల వీటి బరువు కేవలం 4,200 కిలోలే. ఈ ఫిరంగులను వైమానిక దళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ల ద్వారా లడఖ్, అరుణాచల్ ప్రదేశ్ వంటి కనుమలు, ఎత్తైన హిమాలయ పర్వత ప్రాంతాలకు క్షణాల్లో తరలించొచ్చు. ఇవి 155 మిమీ క్యాలిబర్ బుల్లెట్లను ఉపయోగించి 24 నుంచి 30 కిలోమీటర్ల దూరంలోని శత్రువుల స్థావరాలను ఖచ్చితత్వంతో ధ్వంసం చేయగలవు.

# సెప్టెంబర్‌లో భారత్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ రాక

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది సెప్టెంబర్?లో భారత్‌కు రానున్నారు. 2026-బ్రిక్స్ సదస్సు కోసం సెప్టెంబర్ 12-13 తేదీల్లో పుతిన్ దిల్లీలో పర్యటించనున్నారు. ఈ మేరకు రష్యా ప్రభుత్వ కార్యాలయం క్రెమ్లిన్ అధికారికంగా ప్రకటించింది. అయితే, ఈ ఏడాది కాలంలో పుతిన్ భారత్‌కు రావడం ఇది రెండోసారి కావడం విశేషం. 2025 డిసెంబర్?లో జరిగిన 23వ భారత్, రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఇరుదేశాల సంబంధాల బలోపేతంపై ప్రధాని నరేంద్ర మోదీతో చర్చలు జరిపారు.

అలాగే, బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక సమావేశం జరగనున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి యూరీ ఉషకొవ్ తెలిపారు. కాగా, ఈసారి బ్రిక్స్ సదస్సుకు భారత్ నేతృత్వం వహిస్తోంది. ఈ సంవత్సరం భారతదేశ బ్రిక్స్ సదస్సుకు సంబంధించి దేశవ్యాప్తంగా అనేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం తలెత్తిన నేపథ్యంలో పుతిన్? భారత్?కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతేడాది బ్రిక్స్ సదస్సు బ్రెజిల్‌లోని రియో డి జనీరో నగరంలో జరిగింది.

**ప్రధాని మోదీతో భేటీ అయిన రష్యా విదేశాంగ మంత్రి**

ఇదిలా ఉండగా, ఇటీవలే రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ భారత్?లో పర్యటించారు. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం, ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మే 14న జరిగిన ఆ సమావేశంలో భారత్- రష్యా ద్వైపాక్షిక సహకారం, అంతర్జాతీయ పరిస్థితులు, ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా పరిణామాలు వంటి కీలక విషయాల గురించి చర్చించారు. అనంతరం దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సెర్గీ



లావ్రోవ్ మాట్లాడారు. చర్చల సందర్భంగా ప్రధాని మోదీ కూడా ఈ ఏడాది చివర్లో రష్యాలో పర్యటించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలు, వ్యూహాత్మక భాగస్వామ్య విస్తరణపై రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. భారత్‌తో తమకు ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు మాస్కో కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. "బ్రిక్స్ సదస్సు కోసం మేం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించాం. ఈ ఏడాది రష్యా పర్యటన తన వంతు అని ప్రధాని మోదీ ధ్రువీకరించారు. అత్యున్నత స్థాయి సమావేశాల కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయి" అని లావ్రోవ్ పేర్కొన్నారు.

ఇక, భారత్ అధ్యక్షతన జరగనున్న 2026 బ్రిక్స్ సదస్సుకు 'బిల్డింగ్ ఫర్ రెసిలియెన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టైనబిలిటీ' అనే థీమ్‌ను నిర్ణయించారు. అంటే స్థిరత్వం, ఆవిష్కరణలు, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం ప్రధాన లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. 2025లో బ్రెజిల్‌లోని రియో సమ్మిట్ సందర్భంగా ప్రధాని మోదీ ప్రస్తావించిన 'మానవతా దృక్పథం, ప్రజాకేంద్రిత అభివృద్ధి' భావజాలాన్నే ఈ థీమ్ ప్రతిబింబిస్తోందని బ్రిక్స్ అధికారిక వెబ్‌సైట్ పేర్కొంది.

**బ్రిక్స్‌లో ఎన్ని దేశాలు ఉన్నాయంటే!**

బ్రిక్స్ కూటమి విషయానికొస్తే, తొలుత బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా ఈ వేదికలో భాగమవగా, ఆ తర్వాత ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, ఇండోనేషియా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కూడా సభ్యదేశాలుగా చేరాయి. దీంతో ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో మొత్తం సభ్యదేశాల సంఖ్య 11కు చేరింది. ప్రపంచంలోని 11 దేశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా బ్రిక్స్? ఒక ప్రభావవంతమైన కూటమిగా అవతరించింది. ప్రపంచ, ప్రాంతీయ ప్రాముఖ్యత కలిగిన సమకాలీన సమస్యలు, అలాగే ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిపాలనకు సంబంధించిన అంశాలపై సంప్రదింపులు, సహకారం కోసం ఇది పనిచేస్తుంది.

## ఆచార్య రాచపాళెంకు అడిగోపుల సాహిత్య ప్రతిభా పురస్కారం

-మొదటిపేజీ తరువాయి

విస్తృతపరచిన ఆచార్య రాచపాలెంకు అందజేయడం సముచితంగా భావిస్తున్నామని అడిగోపుల శ్రీకాంత్ పేర్కొన్నారు. 50 సంవత్సరాలుగా మొక్కవోని దీక్షతో సాహిత్య విమర్శకు అంకితమైన ఆచార్య రాచపాలెం తెలుగు నేలంతా తెలిసిన విమర్శకులని అన్నారు. ప్రాచీన, ఆధునిక సాహిత్యాలను తనదైన భావజాలంతో నిరంతరం విశ్లేషించే రాచపాలెం ఎందరో యువ రచయితలకు ప్రోత్సాహమిస్తున్నారని తెలిపారు. ప్రాచీన కవిత్వం, ఆధునిక కవిత్వం, నవల, కథానిక, నాటకం, సాహిత్య విమర్శ, దాక్షిణాత్య సాహిత్యం, భారతీయ సాహిత్యం వంటి అనేక ముఖాలుగా తెలుగు సాహిత్య విమర్శను విస్తరింప చేస్తున్న విమర్శకులు రాచపాలెం ఈ పురస్కారానికి అన్ని విధాలా తగినవారని శ్రీకాంత్ వివరించారు. రాచపాలెం రచించిన "దరి - దాపు" గ్రంథం ఎం.ఏ తెలుగు విద్యార్థులకు పాఠ్య గ్రంథమైందని, ఆచార్య హెచ్.ఎస్ బ్రహ్మానందతో కలిసి రచించిన "సాహిత్య బోధనా పద్ధతులు" సాహిత్య అధ్యాపకులకు, "సాహిత్య పరిశోధన సూత్రాలు" గ్రంథం సాహిత్య పరిశోధకులకు నిత్యం ఉపయోగంలో ఉన్నాయన్నారు. ఆయన పర్యవేక్షణలో 40 మంది విద్యార్థులు పరిశోధన చేశారని తెలిపారు. రాచపాలెం రచించిన "మన నవలలు - మన కథానికలు" అనే గ్రంథానికి 2014లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిందన్నారు. అంతటి ప్రసిద్ధ విమర్శకునికి అడిగోపుల పేరుతో పురస్కారం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీకాంత్ పేర్కొన్నారు.

## తీరం మనదే..! వేటా మనదే..!! మత్స్య సంపదా మనదే...!!!

-మొదటిపేజీ తరువాయి

దీంతో తమకు డబ్బులు జమ అయ్యాయంటూ సంతోషం వ్యక్తం చేస్తూ సెల్ ఫోన్లల్లో వచ్చిన మెసేజీలను ముఖ్యమంత్రికి లబ్దిదారులు చూపించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."సముద్ర తీర ప్రాంతంలో పోర్టులు వస్తే అభివద్ధి జరుగుతుంది. తీర ప్రాంతంలో జరిగే అభివద్ధిలో మత్స్య కారులకూ భాగస్వామ్యం ఉండాలి. అభివద్ధిని మత్స్య కారులు అందిపుచ్చుకునేలా ప్రణాళికలు చేస్తాం. కావలి ప్రాంతంలో సాగర్ డిఫెన్స్ సంస్థ ఏర్పాటు అవుతోంది. దీని ద్వారా స్థానికులకే ఉపాధి, ఉద్యోగాలు లభిస్తాయి. రూ. 288 కోట్లతో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపడుతున్నాం. మత్స్య కారులను ఆర్థికంగా బలోపేతం చేసేలా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కేంద్రంగా ప్రణాళికలు సిద్దం చేస్తున్నాం. వీటిపై కొందరు అపోహలు సష్టించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలకూ తావులేదు. ఫేక్ ప్రచారాలను నమ్మ వద్దు. ఈ తీరం మనది, బోటూ మనదే.. ఇక్కడ సంపద కూడా మనదే. ఈ విషయంలో రాజీ లేదు. మన తీరప్రాంతానికి పొరుగు రాష్ట్రం వారు ఎవరొచ్చినా సహించేది లేదు. మత్స్యకారుల హక్కులు కాపాడతాం. మన తీరప్రాంతంలో నిఘా పెట్టి పొరుగు రాష్ట్రాల బోట్లు రాకుండా చర్యలు తీసుకుంటాం. తీరం మనదే, బోటు మనదే వేటా మనదే ఇదే సీబీఎన్ మాట."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువుల్లో నీళ్లు నిండుగా ఉన్నాయి. అక్కడ చేపల పెంపకం చేపట్టండి. ఆ మత్స్య సంపదను విక్రయించుకునే హక్కులను మత్స్య కారులకే అప్పగించాం. రాష్ట్రవ్యాప్తంగా నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను అందించేలా మత్స్య శాఖకు ఆదేశాలిచ్చాం. చేపల వేటతో పాటు కొత్త ఆదాయ మార్గాలను కూడా మత్స్య కారులకు అందుబాటులోకి తెస్తాం. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఎక్కడా అభివద్ధి చేయలేదు. సంక్షేమం అందించలేదు. అన్ని రంగాలను విధ్వంసం చేశారు.. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. అలాగే మత్స్య రంగం కూడా దెబ్బతినేలా చేశారు. రాష్ట్రానికున్న సుదీర్ఘమైన తీరప్రాంతంలో లక్షల మంది మత్స్య కారులు చేపల వేటతో ఉపాధి పొందుతున్నారు. వారికి నాటి ఐదేళ్ల పాలనలో కష్టాలే ఉన్నాయి. 2019--24 మధ్యలో చేపల ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత మత్స్య సంపద పైనే ఎక్కువ మంది ఆధారపడుతున్నారు. ఇలాంటి రంగాన్ని కూడా వాళ్లు విధ్వంసం బాట పట్టించారు. గొడ్డలి పార్టీ లేనిపోని కుట్రలు చేస్తోంది. కూటమి ప్రభుత్వం సంక్షేమం చేస్తుంటే గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారాలు చేస్తోంది. బాబాయ్ హత్య నుంచి పెద్ద దస్తగిరి వరకూ హత్యలు చేస్తూ... కుట్రలు పన్నుతూ రాష్ట్రాన్ని వెనక్కు లాగుతోంది. వైసీపీ చేసిన విధ్వంసాన్ని సరి చేయడానికి 23 నెలల సమయం పట్టింది. టీడీపీ డీఎన్ఏలోనే బీసీలు ఉన్నారు. బీసీలకు-- టీడీపీకి దశాబ్దాల అనుబంధం ఉంది. మత్స్య కారుల సేవలో బహిరంగ సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, ఉద్యాన శాఖల స్టాళ్లను ముఖ్యమంత్రి తిలకించారు. అలాగే సీవీడ్, తీర ప్రాంత నిఘా కేంద్రాన్ని సందర్శించారు. తీర ప్రాంతంలో సముద్రపు నాచు సాగు చేసేలా మత్స్య కార మహిళలకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అచ్చెన్నాయుడు, ఫరూఖ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో తీవ్రమైన ఆర్థిక తుపాను రాబోతుంది

భారత్‌లో ఎవరూ అడ్డుకోలేనటువంటి తీవ్రమైన ఆర్థిక తుపాను రాబోతుందని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. ప్రధాని మోదీ ఆర్థిక విధానాలు విఫలమవుతున్నాయని, ఆ తర్వాత వాటిల్లే భారీ నష్టాన్ని సామాన్యుడే ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాయ్‌బరేలీలో ఓ సభలో పాల్గొన్న రాహుల్, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను తప్పుబట్టారు. శ్రామిక వర్గాన్ని నష్టపరిచి, బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక వ్యవస్థను రూపొందించారని దుయ్యబట్టారు. పౌరులను విదేశీ ప్రయాణాలను తగ్గించుకోమని కోరుతున్న ప్రధాని, తాను మాత్రం తరచూ విదేశాలకు వెళుతున్నారని విమర్శించారు. సమస్య పెట్రోల్, విద్యుత్ వాహనాలతో కాదని, అది ద్రవ్యోల్బణంతో అని ప్రధాని అర్థం చేసుకోవాలని సూచించారు. వెంటనే చర్యలు తీసుకుని దేశాన్ని రక్షించాలని కోరారు. "భారీ ఆర్థిక తుపాన్ రాబోతోంది. దీన్ని ఎవరూ అడ్డుకోలేరు. అంత తీవ్రమైన ఆర్థిక తుపాన్ రాబోతోంది. అది ఎంతపెద్దది అంటే మీరు, నేను మన జీవితంలో ఎప్పుడూ చూడలేనంత పెద్దది. దెబ్బ ఎవరికి తగులుతుంది? అంబానీ, అదానీలకు తగలదు. వాళ్లు తమ ప్యాలెస్‌లో కూర్చుని ఉంటారు. వాళ్ల ప్యాలెస్‌ల చుట్టూ భద్రత ఉంటుంది. భారత రైతుకు, కార్మికుడికి, యువతకు, చిన్న వ్యాపారస్థులకు, చిన్న పరిశ్రమలకు దెబ్బతగులుతుంది. ఏవైతే ఉపాధిని కల్పిస్తాయో, వాటికి నష్టం కలగనుంది. ఇప్పుడు మేం చెప్తున్నాం నెలల ముందు నుంచే నేను చెప్తున్నాను. ఆర్థిక తుపాన్ వస్తోంది, సిద్ధం కావాలి అని. ప్రజలకు భారీ దెబ్బ తగలబోతోంది, పెట్రోల్ ధరలు పెరగబోతున్నాయని, ద్రవ్యోల్బణం ఆకాశాన్ని తాకబోతోందని చెబుతున్నాను. వాళ్లేమో (బీజేపీ) రాహుల్ గాంధీకి ఏం అవగాహన లేదని అంటున్నారు. ఇరాన్- అమెరికా మధ్య యుద్ధం చెలరేగడంతో మన ఇంధన సరఫరాలను ఇరాన్ నిలిపివేసింది. ఫలితంగా దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. పెట్రోల్, డీజిల్‌ను పొదుపుగా వాడుకోవాలని, ఎలక్ట్రిక్ వాహనాలకు మారాలని మోదీ ప్రజలకు సలహా ఇస్తున్నారు. కానీ, మరుసటి రోజే మోదీ స్వయంగా విదేశాలకు వెళ్తున్నారు."

**ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలకు రాహుల్ గాంధీ పిలుపు**

ప్రస్తుత కేంద్ర ప్రభుత్వాన్ని మార్చకపోతే దేశం మనుగడ సాగించలేదని లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజకీయ వాస్తవాలపై ప్రజలు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన లోపించడం వల్లే ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ వంటి గ్రామీణ సామాజిక భద్రతా కార్యక్రమాలు పూర్తిగా రద్దు అవుతున్నాయని, చిన్న రైతులు ఆర్థికంగా నాశనమవుతారని హెచ్చరించారు. మరోవైపు దేశ అగ్ర నాయకులు మాత్రం కార్పొరేట్ సామాజిక కార్యక్రమాలకు హాజరుకావడానికే దృష్టి సారిస్తున్నారని ఆరోపించారు.

**'రైతులు నాశనమవుతారు- పేదలు తుడిచిపెట్టుకుపోతారు'**

"ప్రజలు మేల్కొని రాజకీయాలపై అవగాహన పెంచుకోవాలి. మీరు ఈ ప్రభుత్వాన్ని మార్చకపోతే ఈ దేశం మనుగడ సాగించదు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ రద్దు చేస్తారు. రైతులు నాశనమవుతారు. పేదలు తుడిచిపెట్టుకుపోతారు. కానీ మోదీ, అమిత్ షా సహా దేశ నాయకులందరూ అంబానీ ఇంట్లో జరిగిన పెళ్లికి హాజరవుతుంటారు. గతంలో ప్రజలు తమ ఇంటి పొదుపును తమ ఇళ్లలోనే ఉంచుకునేవారు. అయితే, ఇప్పుడు మోదీ ఆ డబ్బును మీ జేబుల నుంచి దోచుకుని అదానీ, అంబానీలకు, తన అనుచరులకు అప్పగించారు. వారు జీఎస్టీ పేరుతో నిధులను పక్కదారి పట్టిస్తున్నారు." అని రాహుల్ గాంధీ అన్నారు. రెండు రోజుల పర్యటన కోసం ఉత్తర్‌ప్రదేశ్‌కు వచ్చిన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలైన రాయ్‌బరేలీ, అమేఠీ నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు.

# అక్రమ మట్టి మాఫియాకు యువకుడు బలి,బాధిత కుటుంబానికి అండగా పోరాటం చేస్తున్న జక్కంపూడి కి మద్దతు తెలిపిన మాజీఎమ్మెల్యే సత్తి

**- బాధిత కుటుంబానికి అండగా పోరాటం చేస్తున్న వైఎస్ఆర్ నాయకులు**





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే19:** అక్రమ మట్టి మాఫియాకు యువకుడు బలి.. బాధిత కుటుంబానికి అండగా పోరాటం చేస్తున్న జక్కంపూడి రాజా కి మద్దతు తెలిపిన డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కోరుకొండలో అక్రమ మట్టి తవ్వకాల మాఫియా దారుణానికి బలైన నరసాపురం గ్రామానికి చెందిన యువకుడు నొక్కి రాజు వర్మ (27) మృతిపై అనపర్తి మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం అర్ధరాత్రి అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ లారీ ఢీకొనడంతో రాజు వర్మ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు సోలపు విక్కీ తీవ్ర గాయాలపాలైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ.. రాత్రంతా రోడ్డు మీదనే బైఠాయించారు.

ఇంతలో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కోరుకొండకు చేరుకుని మృతుడు రాజు వర్మ పార్థివ దేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ మట్టి మాఫియా ధనదాహం, అధికారుల నిర్లక్ష్యం కలిసి ఒక అమాయక యువకుడి ప్రాణాన్ని బలితీసుకున్నాయి. రాత్రివేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, టిప్పర్ల అతివేగం ప్రజలకు ప్రాణాంతకంగా మారాయి. ఇరిగేషన్, మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖలు చూస్తూ ఊరుకోవడం దారుణం. ఇది కేవలం ప్రమాదం కాదు.. ప్రభుత్వ యంత్రాంగ వైఫల్యంతో జరిగిన హత్య" అని మండిపడ్డారు. మృతుడు రాజు వర్మ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించి పూర్తి స్థాయి న్యాయం చేయాలని, తీవ్రంగా గాయపడిన విక్కీకి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే అక్రమ మట్టి తవ్వకాలు, మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకుని బాధ్యులపై హత్య కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అక్రమ మైనింగ్ మాఫియా వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని, ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# కరువు కాలంలో ఉపాధి కూలీ పనులు ఆసరా:

**- రాప్తాడు పెద్ద చెరువులో ముమ్మరంగా ఉపాధి హామీ పనులు**

**రాప్తాడు, అంకుశం న్యూస్ మే 19:** మండల కేంద్రంలోని పెద్ద చెరువులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలు ముమ్మరంగా పనులు నిర్వహిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో, చెరువులో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు, భూగర్భ జలాల పెంపునకు గాను ఈ పనులను చేపట్టారు. ఇందులో భాగంగా చెరువు లోపలి భాగంలో పేరుకుపోయిన ముళ్ళపొదలను తొలగించడంతో పాటు, నీరు నిలవడానికి వీలుగా గుంతలు తవ్వే పనులను కూలీలు వేగంగా పూర్తి చేస్తున్నారు. రాబోయే వర్షాలకు ప్రతి చుక్కా చెరువులోనే నిలిచిపోయేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనులను పర్యవేక్షిస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, కూలీలు ఉదయాన్నే పనులకు హాజరవుతున్నారు.

**మా కుటుంబాలకు ఎంతో ఆసరా: కూలీలు**

ఈ సందర్భంగా పనుల ప్రదేశంలో కూలీలు మాట్లాడుతూ... కరువు కాలంలో ఈ ఉపాధి హామీ పనులు తమ కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో ఈ పథకం ద్వారా చేతినిండా పని దొరకడం పెద్ద ఊరటనిచ్చిందని వారు తెలిపారు. చెరువు కట్టలను పటిష్టం చేయడం మరియు నీటి నిల్వ సామర్థ్యం పెంచేలా జరుగుతున్న ఈ ఉపాధి హామీ పనుల పట్ల స్థానిక రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు





**అడిగిన 15 రోజుల్లోనే ఉపాధి పనులు!**

**తలారి శివ, ఫీల్డ్ అసిస్టెంట్, రాప్తాడు**

ఉపాధి హామీ పథకం కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం 15 రోజుల్లోనే పనులు కల్పిస్తున్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ తెలిపారు. పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తూ, నిర్ణీత సమయంలో కూలీల ఖాతాల్లో డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు

# 32 వార్డు సమస్యలు పరిష్కరించిన మంత్రి కార్యాలయం

**అంకుశం న్యూస్ ధర్మవరం, మే 19:** ధర్మవరం పట్టణ 32వ వార్డులో ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్లు, కాలువల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారు ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది. ఇటీవల శనివారం ధర్మవరం పర్యటన సందర్భంగా ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి గారిని కలిసి 32వ వార్డు ప్రజలు తమ ప్రాంతంలో అభివృద్ధి పనులు నిలిచిపోయిన విషయాన్ని వివరించినట్లు తెలిపింది. ప్రాంతంలో రోడ్లు, కాలువల నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరైనా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని స్థానికులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లినట్లు పేర్కొంది. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో పాటు తన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ని ఆదేశించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించాలంటూ సూచించినట్లు మంత్రి కార్యాలయం వెల్లడించింది. మంత్రి గారి ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, సంబంధిత 32వ వార్డును ప్రత్యక్షంగా సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నట్లు తెలిపింది. అనంతరం మున్సిపల్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి ప్రాంతంలో సమీక్ష నిర్వహించిన హరీష్ బాబు, శాఖల మధ్య సమన్వయం లోపించకుండా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే రోడ్లు, కాలువల అభివృద్ధి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించినట్లు పేర్కొంది. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ గారు ఎప్పటికప్పుడు స్పందిస్తూ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపింది. ప్రజలు ఎన్డీఏ కార్యాలయానికి వచ్చి సమస్యలు తెలియజేయగానే వాటి పరిష్కారానికి సంబంధిత అధికార యంత్రాంగాన్ని వెంటనే కదిలిస్తూ సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నారని వివరించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి కార్యాలు వెల్లడించింది.



# రీసర్వే పనులను నాణ్యతగా చేపట్టాలి

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**- : కంబదూరు మండలం ఓబుగానిపల్లెలో రీసర్వే పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**






**అంకుశం న్యూస్ అనంతపురం, మే 19 :** రీసర్వే పనులను అత్యంత నాణ్యతగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం కంబదూరు మండలం తిమ్మాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న ఓబుగానిపల్లె గ్రామంవద్ద జరుగుతున్న రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నాల్గవ దశ రీసర్వేలో భాగంగా గ్రామ సర్వేనెంబర్ 258/1, 246 లలో చేపడుతున్న గ్రౌండ్ ట్రూ థింగ్ పనులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఇందులో రైతులతో మాట్లాడుతూ రీసర్వే వల్ల ఏమైనా ఉపయోగం ఉందా, హద్దులను ఎలా నిర్ణయించారు, ఏ కార్యక్రమాలు చేపట్టారు, గ్రామంలో ఎంత సర్వే పూర్తి అయ్యింది, నాణ్యత బాగుందా, సర్వే విషయం రైతులకు ఫోన్ చేసి తెలియజేస్తున్నారా, ఏవైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రీసర్వే వల్ల ఎంతో ఉపయోగముందని, ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సరిహద్దు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని రైతులు తెలిపారు.

- ఈ సందర్భంగా ఆనంద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే పక్కాగా, సక్రమంగా చేపట్టాలన్నారు. రైతులకు నోటీసులు అందించి రీసర్వే చేయాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా రీసర్వే జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదని, సజావుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు.
- నాల్గవ దశ రీసర్వే జరుగుతున్న ఓబుగానిపల్లెలో 9,944.51 ఎకరాల భూమి ఉండగా, అందులో ప్రభుత్వ భూమి 1,358.96 ఎకరాలు, పట్టా భూమి 2,939.27 ఎకరాలు, అసైన్ ల్యాండ్ 5,377 ఎకరాలు, ఇతర భూమి ఉండగా, వేగంగా రీసర్వే చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాలకిషన్, రీసర్వే డిటి గణేష్ బాబు, డిఐఓఎస్ నాగరాజు, మండల సర్వేయర్ శ్రీనివాసులు, విలేజ్ సర్వేయర్లు లక్ష్మీ, సోమశేఖర్, నాగేంద్ర, విఆర్వో శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో రూ.2.50 లక్షల సహాయం!



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 19:** ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం అప్పరాచెరువు గ్రామానికి చెందిన ఎం. తరుణ్ కుమార్ రెడ్డి గత 12 సంవత్సరాలుగా క్రానిక్ మైలోయిడ్ లుకేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి , ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ దృష్టికి వచ్చినట్లు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వారి కార్యాలయం సిబ్బంది తెలిపారు. వారు మాట్లాడుతూ తరుణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి సత్య కుమార్ యాదవ్ కలిసి తమ కుటుంబ పరిస్థితిని, దీర్ఘకాలిక వైద్య చికిత్స కారణంగా ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల వినతిపై మంత్రి వెంటనే స్పందించి, బాధితుడికి అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ఈ మేరకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రభుత్వానికి ప్రత్యేకంగా లేఖ రాయగా, ముఖ్యమంత్రి సహాయ నిధి పరిధిలో లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రూ. 2,50,000 ఆర్థిక సహాయం మంజూరైనట్లు వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ కావడంతో బాధిత కుటుంబానికి పెద్ద ఊరట లభించింది. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి వైద్య సహాయం అందేలా చొరవ చూపిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కు తరుణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక,ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం చేసిన పయ్యావుల శ్రీనివాసులు



**అంకుశం మే 19 ఉరవకొండ :** ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన పేద కుటుంబాలు ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పయ్యావుల శ్రీనివాసులు సొంత మొత్తాన్ని వెచ్చించి మొత్తం 8 మంది లబ్ధిదారులకు వారి అవసరాలను పరిశీలించి నగదు సహాయం అందజేశారు. అనంతపురంలోని పయ్యావుల శ్రీనివాసులు స్వగృహంలో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.అలాగే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,పయ్యావుల శ్రీనివాసులుకు బాధిత కుటుంబాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు వివరాలు :

1 ఎన్ ఎన్ పి తాండాకు చెందిన సోమలా నాయక్ -- రూ. 1,00,000/-
2.మీనుగ.నాగలక్ష్మి ,లేట్. మీనుగ సుంకన్న -- ఉరవకొండ టౌన్ -- రూ. 1,00,000/-
3.హామీనా బేగం, దాదా కలందర్ -- ఉరవకొండ టౌన్ -- రూ. 60,000/-
4.అంజలి, నాగరాజు -- పెద్ద ముస్టూరు -- రూ. 80,000/-
5.చాకలి శారదమ్మ , రామాంజినేయులు -- పి.నారాయణపురం గ్రామం -- రూ. 60,000/-
6.వెంకటలక్ష్మి లేట్. కోనంకి మహేష్ బాబు -- తగ్గుపర్తి గ్రామం -- రూ. 1,00,000/-
7.వడ్డే లలితమ్మ,వడ్డే రమేష్ -- కోనాపురం గ్రామం -- రూ. 80,000/-
8.మాదిగ ఓబుళమ్మ,రామాంజినేయులు -- ఆర్.కొట్టాల గ్రామం -- రూ. 60,000/-

చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

## జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్





**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 19:** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం కప్పలబండ పంచాయతీ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుక భాగంలో సర్వే నంబర్ 272-1A, 1దీలో ఏర్పాటు చేయనున్న DPRC -- జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం నిర్మాణానికి గౌరవ జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మంగళవారం భూమి పూజ నిర్వహించారు.

పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (RGSA) నిధుల ద్వారా సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో, 8735 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనం నిర్మించబడనుంది.భవిష్యత్తులో ఈ కేంద్రంలో జిల్లా వ్యాప్తంగా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు, సర్పంచులు, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజాప్రతి నిధులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. గ్రామీణ పాలనలో సామర్థ్య వృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం మరియు సమర్థవంతమైన పరిపాలనకు ఈ కేంద్రం కీలక వేదికగా నిలవనుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు మరియు అధికారుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇూ=జ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ పల్లె రఘునాథ రెడ్డి , ఉమ్మడి అనంతపురం జిల్లా జిల్లా పరిషత్ జజూూ శ్రీమతి పి. విజయలక్ష్మి , డిప్యూటీ జజూూ మల్లికార్జున , జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి మురళీ మోహన్ గారు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## సత్య సాయి జిల్లా కలెక్టర్ కు ధర్మవరం బీజేపీ నేతల సత్కారం!



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 19:** పుట్టపర్తి సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ను ధర్మవరం బీజేపీ నాయకులురాష్ట్ర చేనేత నేత గిర్రాజు నాగేష్ పట్టణ బీజేపీ అధ్యక్షులు జింకా చంద్ర శేఖర్ లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ధర్మవరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ సత్య సాయి జిల్లా కలెక్టర్ గా ప్రజా సమస్యలు పరిష్కారం లో అత్యంత శ్రద్ధ వహిస్తారని వీరి సేవలకు అభినందనలు తెలియజేసారు.సత్య సాయి జిల్లా ప్రగతి కి ఆయన కృషి మరువలేనిది అన్నారు.

# రాప్తాడు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి





**- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- క్యాంప్ కార్యాలయంలో పి.ఆర్.ఐ అధికారులతో సమావేశం**

**అంకుశం న్యూస్ అనంతపురం మే 19:** రాప్తాడునియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, పూర్తి చేసిన పనులకు ప్రారంభోత్సవాలు సిద్ధం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పి.ఆర్.ఐ ఇంజనీర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్, కనగానపల్లి, ఆత్మకూరు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న రోడ్ల పురోగతి గురించి చర్చించారు. ఇప్పటికే పూర్తయిన రోడ్లను ఎప్పుడు ప్రారంభించాలన్నది, ఇంకా ఏ గ్రామంలో రోడ్లు నిర్మించాలన్నది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలాలు గ్రామాల వారీగా, మండల కేంద్రాలకు, ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి అవసరమైన లింకు రోడ్లను గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాల జాబితాను తయారు చేయాలని, సీఎంఆర్ఎఫ్ తో పాటు వ్యక్తిగతంగా సాయం చేసిన వాటి గురించి కూడా పూర్తిస్థాయిలో నివేదిక సిద్ధం చేయాలన్నారు...

### ఎమ్మెల్యే సునీత చొరవతో ఆత్మకూరులో తాగునీటి సమస్యకు పరిష్కారం

గత కొన్ని రోజులుగా ఆత్మకూరు మండల కేంద్రంలోని పలు కాలనీల్లో తాగునీటి సమస్య నెలకొంది. సోమవారం రాత్రి ఎమ్మెల్యే సునీత ఆత్మకూరు మండల కేంద్రానికి వెళ్లిన సమయంలో స్థానికులు ఈ సమస్యను తెలియజేశారు. వెంటనే ఆమె జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందిని వివరించారు. జిల్లా కలెక్టర్, డిపిఓ సమస్యపై స్పందించారు. మంగళవారం ఉదయం స్థానిక అధికారులు ట్యాంకర్ల ద్వారా సమస్య ఉన్న ప్రాంతాలలో నీటిని అందించారు. సమస్య చెప్పిన వెంటనే... ఎమ్మెల్యే సునీత స్పందించారని ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు..

# మల్బరీ తోటల సాగును ప్రోత్సహించాలి..

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**- : కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో సిల్క్ సమగ్ర-2 కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మధుర సిరి చాకీ పెంపక కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**





**అంకుశం న్యూస్ అనంతపురం, మే 19 :** మల్బరీ తోటల సాగును మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో ఆంధ్రప్రదేశ్ పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో సిల్క్ సమగ్ర-2 (2023-24) కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మధుర సిరి చాకీ పెంపక కేంద్రాన్ని, సెరికల్చర్ లో జరిగే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామంలో సి.ప్రశాంత్ s/o సి.బసవరాజుకు చెందిన చాకీ పెంపక కేంద్రంలో షెడ్డు, పరికరాల కోసం 9.75 లక్షల రూపాయల సబ్సిడీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. చాకీ పెంపక కేంద్రం ఏర్పాటు, శిక్షణ, ఇతర ప్రక్రియలు, సెరికల్చర్ షెడ్లు, రేరింగ్స్, మల్బరీ ప్లాంటేషన్, హార్వెస్టింగ్ ప్రక్రియ, నీటి వాడకం, ప్లాంట్ల రకాలు, స్ప్రింక్లర్ల ఉపయోగం, తదితర వివరాల గురించి జిల్లా కలెక్టర్ సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు.

- ఈ సందర్భంగా ఓ ఆనంద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిల్క్ సమగ్ర కార్యక్రమం కింద లో-కాస్ట్ రేరింగ్ షెడ్లని ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని, దాని ద్వారా తక్కువ ధరతో షెడ్లను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని, ఎక్కువ మంది రైతులు షెడ్ల ఏర్పాటుకు ముందుకు వస్తారన్నారు. పట్టు పరిశ్రమ కింద మల్బరీ సాగును విస్తరించాలని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చాకీ పెంపక కేంద్రం ద్వారా ఎక్కువ మంది రైతులకు శిక్షణలు అందించాలన్నారు. జిల్లాలోని ఈ ప్రాంతాన్ని హిందూపురంలా పట్టు పరిశ్రమకు పేరు వచ్చేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మల్బరీ తోటల విస్తరణకు మరియు షెడ్ల పెంపకానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.

- ఈ కార్యక్రమంలో సిరికల్చర్ ఏడి రేణుక, తహసీల్దార్ ఓబులేసు, టెక్నికల్ అధికారి బసవరాజు, విఆర్వో అశోక్, విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్ తిప్పేస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ అపర్ణ, వ్యవసాయ శాఖ అధికారి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నీలం సంజీవరెడ్డి జయంతి వేడుకలు,విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే19:** రామవరంలో ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా, లోక్సభ స్పీకర్ గా ,రాష్ట్రపతి గా భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ నీలం సంజీవరెడ్డి గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి. అనపర్తి మండలం రామవరంలో ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా, లోక్సభ స్పీకర్ గా ,రాష్ట్రపతి గా భారత రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ నీలం సంజీవరెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులర్పించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు,అనపర్తి మండలం కూటమి నాయకులు,రామవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా, ప్రజా దర్బార్ లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే19:** ప్రజల సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార విభాగం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి 40 అర్జీలు స్వీకరించారు. రామచంద్రపురం పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంత్రి ను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. స్వర్ణకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ స్వర్ణకారుల ఉపాధి, జీవనోపాధి, ప్రభుత్వ పథకాల అమలు, బ్యాంకు రుణాల మంజూరు, కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అందే ప్రయోజనాలు వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే స్వర్ణకారుల కుటుంబాలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరినట్లు పేర్కొన్నారు. వినతిపత్రంలో ముఖ్యంగా స్వర్ణకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు మంజూరు చేయడం,కార్మిక సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలుచేయడం,స్వర్ణకారుల దుకాణాలకు రుణ సదుపాయాలు కల్పించడం,
యువ స్వర్ణకారులకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం,
ఈఎస్ఐ, బీమా వంటి సౌకర్యాలు అందించడం
వంటి అంశాలను ప్రస్తావించారు. వారి సమస్యలను విన్న మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ స్వర్ణకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సంప్రదాయ వృత్తులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం పట్టణ స్వర్ణకార సంఘం నాయకులు చింతాడ శ్రీనివాస్, తాళాబత్తుల మురళి కృష్ణ, దార్ల శ్రీనివాస్, పొడగట్లపల్లి శ్రీను, త్రిపురారి సుబ్రహ్మణ్యం, కోరుకొండ అచ్యుత రామాచారి, కూటమి పార్టీ నాయకులు కట్టా నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో కరెంటు కోత



**అంకుశం న్యూస్ అనంతపురం మే 19:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో విద్యుత్ కోతతో జనం విలవిలలాడారు విద్యుత్ శాఖ ఉద్యోగులు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా కరెంటు కోతలు నగరంలో విధించడంతో జనం రగిలిపోతున్నారుఉదయం 11:30 నుంచి విద్యుత్ నగర్ ,ఓబులదేవ నగర్ ,సాయి నగర్ ,నాయక్ నగర్ ,అశోక్ నగర్ ,జీసస్ నగర్. పరిసర ప్రాంతాల్లో (కరెంటు) విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది ఐదు గంటలపాటు విద్యుత్తు సరఫరా కాకపోవడంతో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో స్థానికులు కొందరు మాజీ కార్పొరేటర్ ఆత్మానంద రెడ్డి మరియు తెలుగుదేశం నాయకులు స్థానిక జీసస్ నగర్ విద్యుత్ సబ్టేషన్ దగ్గరకు వచ్చి విచారించగా సంబంధించిన ఏ డి ఈ సరైన సమాధానం ఇవ్వక ప్రజలను రెచ్చగొట్టే రీతిలో వివరించారు ఒక సందర్భంలో మీరు వచ్చి లోపల పని చేయండి అని గద్దించాడు ఈ విషయమై స్థానికులు డి ఈ గారికి సమాచారం ఇవ్వడంతో సంబంధిత డీఈ విద్యుత్ నగర్ సబ్ స్టేషన్ కార్యాలను వచ్చి సమస్యను తెలుసుకొని స్థానిక సిబ్బందితో పరిష్కరించారు

## ఈశ్వర్ ను అభినందించిన ఆర్డీటి సంస్థ డైరెక్టర్ మంచో ఫెర్రర్



**అంకుశం న్యూస్. మడకశిర మే19:** మడకశిరఈరోజు వర్గానికి చెందినఈశ్వర్ పోయిన నెలలో 21 మంది దివ్యాంగులు అయినటువంటి పిల్లలకు శిక్షణ ఇచ్చి నేపాల్ లో ఉన్నటువంటి ఎవరెస్ట్ బేస్ క్యాంపు తీసుకుని వెళ్లి దిగ్విజయంగా తిరిగి వచ్చిన సందర్భంగా ఈరోజు అనంతపురం జిల్లా నందు ఆర్డిటి సంస్థ వారు ఈశ్వర్ కి సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్డిటి సంస్థ మంచో ఫెర్రర్ మాట్లాడుతూ రాబోయేటువంటి కాలంలో మరిన్ని పర్వతాలను అధిరోహించి మారుమూల ప్రాంతమైనటువంటి మడకశిర ప్రాంతానికి సత్యసాయి జిల్లా అనంతపురం జిల్లాకు అదేవిధంగా మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు రాబోయే ఎటువంటి కాలంలో ఈశ్వర్ .కి మా సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈశ్వర్ ,నాగేంద్ర.ఖూ, నారాయణప్ప మాజీ కౌన్సిలర్ ఉమేష్ నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధులకు అన్న వస్త్ర దానం



**అంకుశం న్యూస్. మే.19. మడకశిర:** అవసాన దశములో రక్తసంబం ధీకుల ఆదరణ,అన్నం కోసం ఎదురు చూస్తున్న పండుటాకులకు అన్నదానం, చేశారు దాతలు. మండలం పరిధి లోని ఆమిదాలగొంది గ్రామంలో వుండు శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమం నందు అమరాపురం ఆర్య వైశ్య మహిళ మండలి సభ్యులు ఆశ్రమం లోని వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం ,పండ్లు ,స్వీట్లు ,ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్దులందరికీ పంచిపెట్టినట్లు ఆశ్రమం నిర్వాకుడు తిమ్మారెడ్డి తెలిపారు.

## సత్యసాయి వాటర్ సప్లై కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- 5 నెలల జీతాలు ఇవ్వకుంటే ఏం తినాలి,ఎలా బతకాలి ?**



**అంకుశం మే 19 ఉరవకొండ :** సత్యసాయి వాటర్ సప్లై కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వజ్రకరూరు మండల పరిధిలోని కొనకండ్ల సత్యసాయి వాటర్ సప్లై చేసే దగ్గర నుండి ఏఐటియుసి, సిఐటియు ఐఎఫ్టియు, వైఎస్ఆర్టియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ ఐదు నెలలు జీతాలు ఇవ్వకపోతే ఏం తిని బతకాలి...?ఎలా బతకాలని...? ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..? చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న కార్మికుల జీవన గతి గురించి ఒక్కసారైనా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, మంత్రులు ఆలోచించారా అని ప్రశ్నించారు.నీటి సమస్యలు లేకుండా చేస్తున్నామని ఒకవైపు ముఖ్యమంత్రి ప్రలోభాలు పలుకుతున్నారు, కానీ కింద స్థాయిలో మంచినీరు వదిలే కార్మికుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఐదు నెలలు జీతాలు లేకుంటే ....?? మాకు ఆత్మహత్యలు గతేనా అని అధికారులను ప్రభుత్వాన్ని అడిగారు.? తక్షణమే పెండింగ్లో ఉన్న జీతాలు విడుదల చేయాలని,పిఎఫ్,ఈఎస్ఐ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నీటి పథకాన్ని మరింత బలోపేతం చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే గ్రామీణ స్థాయి నుండి అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి పిలుపుని ఇవ్వాల్సి వస్తుందని తెలియజేశారు. తక్షణమే సత్యసాయి నీటి సరఫరా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు, వైఎస్ఆర్టియు నాయకులు పాల్గొన్నారు.

## సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా నియమితులైన శ్రీనివాసరావుని సత్కరించి,అభినందించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే ని ఆహ్వానించిన పావులూరి**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే19:** సింహాచలంలో మే 21వ తేదీన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా పావులూరి శ్రీనివాసరావు స్వీకార మహోత్సవం సందర్భంగా ప్రమాణ స్వీకార మహోత్సవం కు విచ్చేయాలని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కోరిన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ పావులూరి శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో రంగంపేట మండల కూటమి నాయకులు,దొంతమూరు గ్రామ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## అనంత కు కృతజ్ఞతలు తెలియజేసిన జేసీ నారాయణ..



**అంకుశం న్యూస్ అనంతపురం, మే 19:** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లోనిగార్లదిన్న మండలం ముకుందాపురం కు చెందిన జే.సి. నారాయణ అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గా నూతనంగా నియమితులైన సందర్భంగా అనంతపురం నగరంలోని హెచ్చెల్సీ కాలనీలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. సందర్భంగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహ్మద్ వాసిం, పార్టీ జిల్లా ప్రధనకార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి అశోక్, నాయకులు రామచంద్ర, శ్రీనివాసులు, యల్లప్ప, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.